క్లుప్తంగా

డైరీ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న మరియన్న తదితరులు

ఇల్లెందురూరల్: గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం 2023 డైరీని మండల ప్రత్యేకాధికారి జినుగు మరియన్న, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీఓ అప్పారావు బుధవారం ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటైన గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి క్రమం తప్పకుండా రోజువారీ పనివివరాలు రాసుకోవడం వల్ల మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ చిరంజీవి, గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ, కార్యదర్శులు షర్మిల, ఉమామహేశ్వర్, శేఖర్, లక్ష్మణ్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్లు...

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మంత్రి డాక్టర్ వి.శ్రీనివాసగౌడ్, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను ఖమ్మంలో బుధవారం ఆవిష్కరించినట్లు జిల్లా అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా సమన్వయకర్త షేక్ ఖాజావియా తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.విజయ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు బి.దస్రు, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షుడు జె.అబ్రహం, కోశాధికారి టి.ఉదయ్‌కుమార్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి జె.తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఇంజనీర్‌కు సత్కారం



నర్సింహారావును సత్కరిస్తున్న జీఎం

ఇల్లెందు: ఇల్లెందు ఏరియా సింగరేణిలో సుదీర్ఘ కాలం పని చేసి బదిలీపై వెళ్తున్న డీజీఎం నర్సింహారావును ఏరియా జీఎం ఎం.షాలేము రాజు ఘనంగా సత్కరించారు. బుధవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం ఏరియా ఇంజనీర్‌గా వెళ్తున్న ఆయనను శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. ఇల్లెందు ఏరియా సింగరేణి అధికారులు మల్లారపు మల్లయ్య, పి.శ్రీనివాసులు, ప్రభాకర్‌రావు, గిరిధర్‌రావు, జీవీ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఈత పోటీల్లో ధనుష్ ప్రతిభ

కొత్తగూడెంటౌన్: ఖమ్మం జిల్లా మధిరలో బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం త్రీఇంక్‌లైన్‌కు చెందిన రెడ్డిరాజుల ధనుష్ ద్వితీయస్థానం సాధించాడు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సమ్మర్ క్లబ్ సహకారంతో మధిరలోని అంబర్‌పేట ట్యాంకు బండ్ చెరువు వద్ద ఈత పోటీలు నిర్వహించారు. ధనుష్ ద్వితీయ స్థానంతో రూ.4,111 బహుమతి గెలుపొందారు.

ఘనంగా బేతంపూడి ఉర్సు వేడుకలు



ఊరేగింపుగా బయలుదేరుతున్న చాదర్‌లు

టేకులపల్లి: కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న బేతంపూడిలోని హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ బీహారీ బాబా ఉర్సు వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆనవాయితీ ప్రకారం కొత్తగూడెం సూపర్‌బజార్‌లోని సి.మాలిక్ ఇంటి నుంచి పవిత్రమైన గంధం, చాదర్‌లు భారీ ఊరేగింపుతో, మేళతాళాలతో బేతంపూడికి తీసుకొచ్చారు. కొత్తగూడెం నుంచి బేతంపూడి వరకు మధ్యమధ్యలో భక్తులు సాదర స్వాగతం పలికారు. దర్గా వద్ద గంధం సమర్పించే సమయంలో భక్తులు పోటెత్తారు. టేకులపల్లి, ఇల్లెందు, కొత్తగూడెం, ఖమ్మంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఖవ్వాలి భక్తులను అలరించింది. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి ఈ ఉర్సు వేడుకల్లో పాల్గొని రాత్రి నిద్ర చేస్తారు. దీని వల్ల కోరిన కోరికలు తీరుతాయని వారి నమ్మకం. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

ఖమ్మం తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

సింగరేణి(కొత్తగూడెం): ఖమ్మం పట్టణంలో బీఆర్‌ఎస్ మహాసభకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) శ్రేణులు ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో బుధవారం భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, రీజియన్ సెక్రటరీ కూసన వీరభద్రయ్య, సెంట్రల్ కమిటీ సభ్యులు గుండా రాయలింగు, విప్లవరెడ్డి, జల్లి కిరణ్, సూరిబాబు, మోహన్‌రెడ్డి, గోపు కుమారస్వామి, పిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, చెరిపెల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు శంకర్, శనిగరపు కుమార్, ఎస్కే గౌస్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ: ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్‌ఎస్ బహిరంగ సభకు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కె.ఆచార్యులు, మహిపతి రామలింగం, మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాధం, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్ రావు, వీరన్న తదితరులు ఉన్నారు



సుజాతనగర్: ఎమ్మెల్యే వనమా ఆధ్వర్యంలో సభకు తరలుతున్న నేతలు



పాల్వంచ: బయలుదేరిన నాయకులు



పాల్వంచరూరల్: తొగ్గూడెంలో..



జూలూరుపాడులో జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంపీపీ లావుడ్యా సోనీ

పాల్వంచరూరల్: మండలంలోని 36 గ్రామపంచాయతీల నుంచి బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు ప్రత్యేక బస్సులు, వాహనాల్లో బుధవారం ఖమ్మంలో జరిగిన బీఆర్‌ఎస్ బహిరంగ సభకు తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లేల శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నేతలు తరలివెళ్లారు.

కొత్తగూడెంఅర్బన్: ఖమ్మంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల నుంచి వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, కార్యకర్తలు తరలి వేళ్లారు.

ఖమ్మంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ బహిరంగ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలను భారీగా తరలించారు. పట్టణంలోని వార్డుల్లో మినీ బస్సులు, ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి ఖమ్మంకు తీసుకెళ్లారు.

ఇల్లెందురూరల్: మండలంలోని పలు గ్రామాల నుంచి ఖమ్మం బహిరంగ సభకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు బుధవారం భారీగా తరలివెళ్లారు. సభను విజయవంతం చేయాలని వారం రోజులుగా పార్టీ ముఖ్యనాయకులు చేసిన ప్రచారం, క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి పార్టీ కార్యకర్తలను కదిలించడంతో మండలం నుంచి అత్యధిక సంఖ్యలో సభకు పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ప్రతి గ్రామం నుంచి ఆర్టీసీ బస్సులు, లారీలు, టాటాఏస్, ఆటో తదితర వాహనాల్లో పార్టీ కార్యకర్తలను నేతలు సభకు చేర్చారు.

ఇల్లెందు: ఖమ్మం బీఆర్‌ఎస్ బహిరంగ సభకు బస్సులు, డీసీఎంలు, టాటా మ్యాజిక్‌లు, ఆటోలు, జీపులు, టాటా ఏసీలు, కార్లలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ప్రతి వాహనానికి బార్ కోడ్‌తో పాటు జియో ట్యాగింగ్ చేశారు. ఇల్లెందు పట్టణం నుంచి సుమారు 5 వేల మందిని తరలించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు హరిసింగ్ నాయక్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు మనోహర్ తివారీ, పరుచూరి వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

పాదయాత్రగా...

ఖమ్మం బీఆర్‌ఎస్ సభకు ఇల్లెందు నుంచి యువకులు పాదయాత్రగా తరలి వెళ్లారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

మండలంలోని ఉమ్మడి చల్లసముద్రం, సులానగర్ యువకులు చేపట్టిన పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.హరిసింగ్ కాలు కదిపారు. పాదయాత్రలో చెప్పులు లేకుండా ఇల్లెందు నుంచి ఖమ్మం సభాస్థలం వరకు నడిచిన యువకులను ఉత్సాహపరిచారు. ఆయన వెంట కౌన్సిలర్ జేకే శ్రీనివాస్, సింగరేణి కార్మికుడు శ్రీనివాసరెడ్డి, మహేందర్, బండారి శ్రీనివాస్, మామిడిగుండాల సర్పంచ్ కృష్ణ ఉన్నారు.

టేకులపల్లి: ఖమ్మంలో బుధవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ బహిరంగ సభకు టేకులపల్లి నుంచి కార్యకర్తలు, నాయకులు భారీగా వెళ్లారు. మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, మండల ఇన్‌చార్జ్ ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు, ఎంపీపీ భూక్యా రాధ, మిగిలిన ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో ఖమ్మం తరలివెళ్లారు. చీమల సత్యనారాయణ, భూక్యా సైదులు, బాణోతు కిషన్, రామ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జూలూరుపాడు: ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ తొలి బహిరంగ సభకు జూలూరుపాడు మండలం నుంచి కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 240 వాహనాల్లో సుమారు 4,000 మంది పార్టీ శ్రేణులు బయలుదేరిన ర్యాలీని ఎంపీపీ లావుడ్యా సోనీ జెండా ఊపి ప్రారంభించారు. తరలి వెళ్లినవారిలో జెడ్పీటీసీ సభ్యురాలు భూక్యా కళావతి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, వేల్పుల నరసింహారావు, యదళ్లపల్లి వీరభద్రం, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు కత్రం మోహన్‌రావు, బానోత్ శాంతిలాల్, బోడా శాంతిరామ్, భూక్యా రాములు నాయక్, గుగులోత్ రాందాస్, బానోత్ నరసింహారావు, ముక్తి నరసింహారావు, పెండ్యాల రాజశేఖర్, బానోత్ నీల, నాయకులు బానోత్ లాలు నాయక్, బానోత్ ధర్మా, భూక్యా సేవ్యా నాయక్, జవహర్‌లాల్, భూక్యా దేవీలాల్ తదితరులు ఉన్నారు.

సుజాతనగర్: ఖమ్మంలో జరిగిన బీఆర్‌ఎస్ ఆవిర్భావ సభకు మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకులు 15 బస్సులు, కార్లలో సభకు తరలారు. జలగం యువసేన ఆధ్వర్యంలో కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఆదేశాలతో సుమారు 15 కార్లలో నాయకులు సభకు తరలివెళ్లారు.



ఇల్లెందు: జెండా ఊపి పాదయాత్రను ప్రారంభిస్తున్న మార్కెట్‌కమిటీ చైర్మన్ హరిసింగ్



ఇల్లెందురూరల్: ఒడ్డుగూడెం నుంచి..



టేకులపల్లి మైదానంలో.. కార్యకర్తలు



ఇల్లెందురూరల్: నెహ్రూనగర్ నుంచి తరలుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



టేకులపల్లిలో కార్యకర్తల ర్యాలీ



సింగరేణి(కొత్తగూడెం): బీఆర్‌ఎస్ సభకు వెళ్తున్న టీబీజీకేఎస్ శ్రేణులు



కొత్తగూడెంఅర్బన్: నినాదాలు చేస్తున్న నాయకులు

బాలికా దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సూపర్‌బజార్(కొత్తగూడెం): మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 24 వరకు నిర్వహించే జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు బాలికా దినోత్సవ పోస్టర్లను కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ వారోత్సవాలలో భాగంగా జరిగే కార్యక్రమాలను జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా వివరించారు. వారం రోజులపాటు జిల్లాలో బాలికల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను గ్రామసభ, మహిళా సభల ద్వారా నిర్వహించడం, పాఠశాలల్లో క్రీడల్లో రాణించే బాలికలను గుర్తించడం, బాలికల ఆవశ్యకతను, బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలను వివరించడం జరుగుతుందన్నారు. మత, కులపెద్దలతో సమావేశాలు నిర్వహించి అవగాహనా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జనవరి 24న జిల్లాలో వివిధ విభాగాలలో ప్రతిభావంతులైన బాలికలను గుర్తించి వారిని సత్కరించడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ కె.అంబేడ్కర్, డీసీపీఓ హరికుమారి, చైల్డ్ లైన్ 1098 డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, జీసీడీఓ అన్నామణి పాల్గొన్నారు.

మహిళా హక్కులను రక్షించుకుందాం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: మహిళా హక్కుల పరిరక్షణకు సమష్టి ఉద్యమాలు చేపడదామని పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్తి రాములమ్మ, నిర్మల పిలుపునిచ్చారు. బొజ్జాయిగూడెం గ్రామంలో మోకాళ్ల సుగుణ అధ్యక్షతన బుధవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే భయపడే రోజులు వచ్చాయన్నారు. మహిళలకు రక్షణ లేని పరిస్థితి నెలకొన్నప్పటికీ మహిళల చట్టాలు అలంకారప్రాయంగా ఉన్నాయని ఆరోపించారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మహిళల పట్ల వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. ఈ క్రమంలో చట్టాల పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేసేందుకు ఈనెల 28, 29 తేదీలలో నిర్వహిస్తున్న పీఓడబ్ల్యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు.

ఎన్‌టీఆర్‌కు ఘన నివాళి

కొత్తగూడెంటౌన్: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు, సినీ నటుడు సీనియర్ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని బుధవారం కొత్తగూడెంలో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సెవెన్‌హిల్స్ ఏరియాలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి కాపా కృష్ణమోహన్, కనుకుంట్ల కుమార్‌లు పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. 1982లో టీడీపీ మొట్ట మొదటి కార్యకర్త రాజయ్యగౌడ్‌ను సన్మానించారు. కల్యాణం లక్ష్మీపతి, ఎం.సురేష్, కోటయ్య, అక్బర్‌పాషా, రమణారావు, కొండస్వామి, బి.సురేష్, నాగమల్లేష్ పాల్గొన్నారు.

ఇల్లెందు: మాజీ సీఎం ఎన్టీ రామారావు వర్ధంతిని ఇల్లెందులో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు ముద్రగడ వంశీ, పి.బాలకృష్ణ, చాందావత్ రమేష్‌బాబు, దాసరి గోపాలకృష్ణ, శ్యాం, నర్సయ్య, శివ పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: పాండురంగాపురం గ్రామంలో బుధవారం దివంగత ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీపతి, రమేష్, కొత్త రామారావు, వెంకటేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

పాల్వంచ: ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక దమ్మపేట సెంటర్, నవభారత్ సెంటర్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కనగాల అనంతరాములు, నల్లమల్ల వేణు, దారా కరుణాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





పాల్వంచ: ఎన్‌టీఆర్ వర్ధంతిలో పాల్గొన్న నాయకులు, కొత్తగూడెంటౌన్: సెవెన్ హిల్స్ ఏరియాలో..

ధర్నాచౌక్ ఏర్పాటు చేయాలి

కొత్తగూడెంఅర్బన్: సమీకృత జిల్లా అధికారుల సముదాయపు భవనం నూతన కలెక్టరేట్‌లో జిల్లా కార్యాలయాలు అన్నీ ఒకే ప్రాంగణంలో ఉన్నందున అక్కడే ధర్నాచౌక్‌ను కూడా ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నూతన కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజా సమస్యల పరిష్కారాలపై ధర్నాచౌక్ సందేశం అధికారులకు తెలుస్తుందని, ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేయడానికి ధర్నాచౌక్ ఉపయోగపడుతుందని వివరించారు. కార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, చెనిగారపు నిరంజన్‌కుమార్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఆట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'కంటి వెలుగు' ప్రారంభం

జూలూరుపాడు: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం గురువారం అనంతారం హెల్త్ సబ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ప్రారంభించనున్నట్లు జూలూరుపాడు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మండలంలోని 24 పంచాయతీల్లో కంటి వెలుగు నిర్వహించడం జరుగుతుందన్నారు.

కొత్తగూడెంఅర్బన్: కంటి వెలుగు శిబిరాలు కొత్తగూడెంలోని 36 వార్డుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి.రఘు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కంటి నిపుణుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉచిత మందులు, ఉచిత కంటి అద్దములు ఇవ్వడం జరుగుతుందని, వార్డుల ప్రజలు షెడ్యూల్ ప్రకారం శిబిరాలకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు.



టేకులపల్లి: కంటి వెలుగు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

పాల్వంచరూరల్: కంటి వెలుగు పరీక్షల నిర్వహణ కోసం ఉల్వనూరు, జగన్నాథపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 36 గ్రామపంచాయతీల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. రోజుకు 250 మందికి కంటి పరీక్షలు చేయాలనే లక్ష్యంగా నిర్దేశించినట్లు ఎంపీఓ బుధవారం తెలిపారు.

టేకులపల్లి: కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం నేటి నుంచి టేకులపల్లి మండలంలో ప్రారంభించనున్నట్లు వైద్యాధికారి దినేష్ తెలిపారు. ప్రజలకు సమాచారం అందించేందుకు గాను ప్రతి ఇంటికీ ఆహ్వాన పత్రిక అందజేసినట్లు పేర్కొన్నారు.

ప్రజాసంఘాల నాయకుల అరెస్టు గర్హనీయం

సింగరేణి(కొత్తగూడెం): తెలంగాణ ఏర్పడింది మొదలు ముఖ్యమంత్రి వస్తే ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేస్తుండడం గర్హనీయమని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఖమ్మం పర్యటన సందర్భంగా ప్రజాపంథా, ఇతర ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తారనే ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాచర్ల సత్యం, జాటోత్ కృష్ణ, పెద్దబోయిన సతీష్, వర్మ, వినోద్ పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: ఖమ్మంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభకు నిర్వహణకు ఒకరోజు ముందే న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధును స్థానిక పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ నేతలు బుధవారం పట్టణంలోని బస్టాండ్‌సెంటర్‌లో నల్లజెండాలను నిరసన తెలిపారు.

పాల్వంచ: ఖమ్మంలో కేసీఆర్ సభ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. బుధవారం టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణను పాల్వంచ పోలీస్‌లు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌లు అరెస్ట్ చేసిన వారిలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు చారి, మల్లం వెంకన్న, చంద్రగిరి సత్యనారాయణ ఉన్నారు.

టేకులపల్లి: ఖమ్మంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ నేపథ్యంలో టేకులపల్లి పోలీసులు బుధవారం ముందస్తు అరెస్టులు చేసి రోజంతా పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు లక్కినేని సురేందర్‌రావు, ఇల్లెందు నియోజకవర్గ నేత భూక్యా ధళ్‌సింగ్‌నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, నాగేంద్రబాబు ఉన్నారు.

సుజాతనగర్: సీఎం కేసీఆర్ సభ దృష్ట్యా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సహ పలువురి కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులను స్థానిక పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. సీతారాములు మాట్లాడుతూ.. ముందస్తు అరెస్టులు సరికాదన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకుండా మాటల గారడీతో సరిపెడుతున్నారని విమర్శించారు. అరెస్టయిన వారిలో బానోత్ కోటేష్, గుగులోత్ రాజేష్ నాయక్, మోతీలాల్ నాయక్, చింతల వెంకట్ తదితరులు ఉన్నారు.

ఇల్లెందు: ఖమ్మంలో బీఆర్‌ఎస్ సభను సందర్భంగా ప్రతిపక్ష నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. బుధవారం ఇల్లెందులో కాంగ్రెస్ నేతలు చీమల వెంకటేశ్వర్లు, దొడ్డా డానియేల్, పులి సైదులు, ఎన్డీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, పీడీఎస్‌యూ నేత ఏ.సాంబ, బీజేపీ నేత మురళీకృష్ణ, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు రాజులను ఇల్లెందు సీఐ బి.రాజు అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేశారు.

పాల్వంచరూరల్: బీఆర్‌ఎస్ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్న సందర్భంగా ముందస్తు చర్యలో భాగంగా పాల్వంచ మండలం బంద్రుగొండకు చెందిన ప్రజాపంథా సబ్‌డివిజన్ కార్యదర్శి నిమ్మల రాంబాబును బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. బైండొవర్ కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరుపరిచినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.



ఇల్లెందురూరల్: నిరసన తెలుపుతున్న ఎన్డీ నాయకులు



పాల్వంచ: పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న ఎడవల్లి కృష్ణ

ట్రాలీ ఆటో, తుఫాన్ వాహనం ఢీ

పాల్వంచ: ట్రాలీ ఆటోను తుఫాన్ వాహనం ఢీకొని కూలీలు స్వల్పంగా గాయపడ్డ సంఘటన పట్టణంలోని ఎన్ఎండీసీ సమీపంలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికుల కథనం.. తుఫాన్ వాహనంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జగదల్‌పూర్ నుంచి సుమారు 20 మంది కూలీల ఏన్కూర్‌కు మిర్చి కోతకు వెళుతున్నారు. ఈ క్రమంలో గుడి వద్ద పాల ట్రాలీ ఆటోను ఎదురుగా వస్తున్న తుఫాన్ వాహనం ఢీ కొని పల్టీ కొట్టింది. దీంతో తుఫాన్ వాహనంలో ఉన్న కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. ఆటో గుడి పక్కన ఉన్న ఓ పందిరిలోకి దూసుకెళ్లింది. ఎవరికీ పెద్దగా గాయాలు కాకపోవడంతో త్రుటిలో ప్రమాదం తప్పినట్లయింది. కొద్దిసేపటి తర్వాత కూలీలు మరో వాహనం వెళ్లిపోయారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా.. తమకు ఫిర్యాదు రాలేదని తెలిపారు.

పండగ పూట ప్రయాణ భారం

ఇల్లెందు: పండుగ సెలవులకు వచ్చి తిరుగు ప్రయాణం కోసం భద్రాచలం బస్టాండ్‌కు వచ్చిన పలువురు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. ఖమ్మంలో బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభకు భద్రాచలం డిపో నుంచి సుమారు 50 బస్సులను అద్దెకు తీసుకున్నారు. దీంతో భద్రాచలం బస్టాండ్ వెలవెలబోగా, బస్సులు సరిపడక చాలా రూట్లలో సర్వీసులు రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. భద్రాచలం డిపోలో ఉన్న బస్సుల్లో 50 ఖమ్మం సభకు వెళ్లగా.. 40 బస్సులు మాత్రమే రోజంతా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాయి. వెంకటాపురం, చర్ల, ఖమ్మం రూట్‌లో రెండేసి బస్సులు నడిపి మిగతావి హైదరాబాద్‌తో పాటు ప్రధాన నగరాలకు తిప్పారు. కాగా, ఆర్టీసీ బస్సులు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకున్న ఆటోలు, ప్రైవేట్ వాహనాల యజమానులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడమే కాక చార్జీలు పెంచారు. ఇక ఇల్లెందు బస్టాండ్‌లోనూ అదే పరిస్థితి కనిపించింది. కాసేపు వేచి ఉన్న ప్రయాణికులు ఇక బస్సులు రావని తెలియడంతో ఇంటిముఖం పట్టారు. దీంతో బస్టాండ్ వెలవెలబోతూ కనిపించింది. ఒకటి, రెండు బస్సులు కేవలం కొత్తగూడెం మార్గంలో నడవగా, ప్రైవేట్ వాహనదారులు అధిక చార్జీలు వసూలు చేశారు.



బస్సులు లేక బోసిపోయిన ఇల్లెందు బస్టాండ్